TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 158 శుక్రవారం 31-01-2025 పేజీలు :06 వేల : 05/-

# విద్యుత్ సామర్థ్యం.పెంపులో
# రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు

- హిమాచల్ ప్రదేశ్‌లో హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై
- తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి
- బూట్ (బిల్డ్ ఒన్ ఆపరేట్ ట్రాన్స్ఫర్) విధానంలో
- ప్రతిపాదనలు ఆహ్వానించిన హిమాచల్ ప్రభుత్వం
- ఒప్పంద పత్రాలను పంపాల్సిందిగా
- కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 30:** రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం బూట్(బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖ అధికార బృందం హిమాచల్ ప్రదేశ్ ను సందర్శించి, ఆ ప్రతిపాదనను అధ్యయనం చేసి 100 ఎ్గమీాఖ పై సంతకం చేసి త్వరితగతిన పంపితే తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ వింధర్ సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం దీూాు విధానంలో 22 హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ శాఖకు చెందిన అధికారి బృందం హిమాచల్ ప్రదేశ్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా, వారు హిమాచల్ ప్రదేశ్ విద్యుత్ శాఖ కార్యదర్శితో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే, ూజుూ× హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (400 మెగావాట్లు) మరియు వీక్ూా= హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు (120 మెగావాట్లు) ప్రాంతాలను పరిశీలించారు. తమ అధ్యయనంలో, 100 మెగావాట్లకు పైబడి సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తి వ్యక్తం చేయాలని సిఫారసు చేశారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ వింధర్ సింగ్ తో సమావేశమయ్యారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ అధికారుల సమక్షంలో, తెలంగాణ ప్రభుత్వం ూజుూ× (400 మెగావాట్లు) మరియు వీక్ూా= (120 మెగావాట్లు) హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను సమర్పించింది.ఈ సందర్భంగా ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎం కోరారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసిన అనంతరం త్వరితగతిన వీశీఖ పై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోఎలక్ట్రిక్ విద్యుత్ తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయబడుతుంది. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు మరియు భవిష్యత్ విద్యుత్ డిమాండ్లను తీర్చేందుకు విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత బలపడేందుకు ఉపయోగపడుతుంది.


## మహాకుంభమేళాలో మరోసారి భారీ అగ్నిప్రమాదం

- సెక్టార్ 22లో చెలరేగిన మంటలు.. తగలబదిన టెంట్లు



మహాకుంభమేళాలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. సెక్టార్ 22లో మంటలు చెలరేగాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపిస్తుండటంతో టెంట్లు తగలబడ్డాయి. వెంటనే అప్రమత్తమైన అగ్ని మాపక సిబ్బంది.. ఫైర్ ఇంజిన్లతో మంటలు అదుపుచేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇంతకుముందు కూడా అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పలు గుడారాలు దగ్ధమయ్యాయి.కాగా, నిన్ననే కుంభమేళాలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఇంతలోనే మరోసారి అగ్ని ప్రమాదం జరగడం చర్చనీయాంశంగా మారింది. తొక్కిసలాట ఘటనలో ఇప్పటికే 30 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారంతా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అయితే, పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జాతిపితకు గవర్నర్, సీఎం ఘన నివాళి



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని బాపు ఘాట్ లో నివాళులు అర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,ఉన్నతాధికారులు

## అత్యాచారం కేసులో కాంగ్రెస్ ఎంపీ అరెస్టు



**లక్నో జనవరి 30 :** కాంగ్రెస్ ఎంపీ రాకేశ్ రాథోడ్‌ను యూపీ పోలీసులు అరెస్టు చేశారు. సీతాపూర్ ఎంపీగా ఉన్న ఆయనపై అత్యాచార ఆరోపణలపై కేసు నమోదు కావడంతో అదుపు లోకి తీసుకున్నారు. సీతాపూర్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతుండగానే ఆయనను అరెస్టు చేసినట్టు సమాచారం. భారీ పోలీస్ భద్రత నడుమ ఆయనను కోర్టుకు తీసుకెళ్లారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగేళ్లుగా తనపై అత్యాచారానికి పాల్పడినట్టు ఆరోపిస్తూ ఓ మహిళ జనవరి 17 న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనతో మాట్లాడిన కాల్ రికార్డింగ్స్‌ను సైతం పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయమే ఎంపీ రాథోడ్ అలహాబాద్ హైకోర్టు లఖ్‌నవూ బెంచ్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా, న్యాయస్థానం తిరస్కరించింది. రెండు వారాల్లోగా సెషన్స్ కోర్టులో లొంగిపోవాలని సూచించినట్టు సమాచారం. అంతకు ముందు ఇదే కేసులో ఎంపీ, ఎమ్ఎల్ఎ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసినా తిరస్కరణకు గురైంది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన నివాసం వద్దకు భారీ బందోబస్తుతో వెళ్లిన పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు.

## తెలంగాణ సచివాలయంలో భద్రతా లోపం

**హైదరాబాద్ జనవరి 30 :** తెలంగాణ సచివాలయంలో భద్రతా లోపం బయటపడింది. సచివాలయంలో ఫేక్ ఐడితో ఓ వ్యక్తి దొరికాడు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా చెప్పుకుంటూ సదరు వ్యక్తి బిల్డప్ ఇస్తున్నాడు. నకిలీ ఉద్యోగి కదలికలు అనుమానంగా ఉండడంతో సెక్రటేరియట్ సిఎస్ఒ దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ నిఘా ఉంచి పట్టుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ రావు రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడి కార్డుతో చలామణి అవుతున్నాడు. భాస్కర్ రావుకు సహకరించిన డ్రైవర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైనార్టీ డిపార్ట్మెంట్ సెక్షన్ ఆఫీసర్ వి ప్రశాంత్, డ్రైవర్ రవిలు ఫేక్ ఐడీ కార్డు తయారు చేసి భాస్కర్ రావు ఇచ్చినట్లు ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ గుర్తించింది.

## సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ స్లాబ్ కుప్పకూలడంతో ఇద్దరు మృతి

**భోపాల్ జనవరి 30:** సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ స్లాబ్ కుప్పకూలడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పన్నా జిల్లాలోని జేకే సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్‌లోని యూనిట్‌లో ఓ నిర్మాణం కూలిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నిర్మాణంలో ఉన్న ప్లాంట్‌లోని ఒక విభాగంలో సీలింగ్ స్లాబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమయంలో పలువురు కార్మికులపై సెంటర్ ప్రాంతం కూలిపోయింది. దీంతో శిథిలాల క్రింద చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పలువురు బయటకు తీసుకొచ్చి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## సభ్యులు ఆందోళన మధ్య రూ. 8,440 కోట్ల
## బడ్జెట్ కు జిహెచ్ఎంసి కౌన్సిల్ ఆమోదం

**హైదరాబాద్ జనవరి :** జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ప్రారంభంకాగానే క్వశ్చన్ అవర్ చేపట్టాలని బిఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టడంతో రసభాసంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో బడ్జెట్ పై జిహెచ్ఎంసి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బిఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియం చుట్టుముట్టి కాగితాలు చించి విజయలక్ష్మిపై విసిరేశారు. మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బిఆర్ఎస్ కార్పొరేటర్లను మార్షల్స్ అడ్డుకున్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లను మేయర్ విజయలక్ష్మి సస్పెండ్ చేశారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను పద్దు ప్రవేశపెట్టనున్నారు. రూ. 8,440 కోట్ల బడ్జెట్ కు జిహెచ్ఎంసి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రేపు బడ్జెట్ పై చర్చలు జరుపనున్నారు.

## మిలటరీ హెలీకాప్టర్..విమానం డీ..68 మంది మృతి

**వాషింగ్టన్ జనవరి 30 :** అమెరికాలోని వాషింగ్టన్‌లో కాన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తున్న పిఎస్ఏ ఎయిర్‌లైన్స్ విమానాన్ని శిక్షణలో ఉన్న మిలటరీ హెలీకాప్టర్ ఢీకొట్టడంతో రెండు నదిలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో 64 మంది, హెలికాప్టర్ లో నలుగురు ఉన్నట్టు సమాచారం.జరిగిన విమాన ప్రమాద ఘటనలో ఇప్పటివరకు 18 మృతదేహాలు వెలికితీశారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా జరిగిన వెంటనే అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో అందరూ చనిపోయినట్లు తెలుస్తోంది.మృతదేహాల కోసం వెలికితీసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు

# దక్షిణ సూడాన్‌లో విమానం కూలి 18 మంది మృతి



**సూడాన్:** దక్షిణ సూడాన్‌లో బుధవారం ఒక చిన్న విమానం కూలిపోయి 18 మంది మరణించారని ఒక అధికారి తెలిపారు. చైనా చమురు సంస్థ గ్రేటర్ పయనీర్ ఆపరేటింగ్ కో. చార్టర్డ్ చేసిన ఈ విమానంలో ఇద్దరు పైలట్లు సహా 21 మంది ఉన్నారని చమురు సంపన్న యూనిటీ రాష్ట్రంలో సమాచార మంత్రి గట్వేచ్ బిపాల్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దక్షిణ సూడాన్ రాజధాని జుబాలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లడానికి చమురు క్షేత్రం సమీపంలో విమానం టేకాఫ్ అవుతుండగా కూలిపోయిందని ఆయన అన్నారు. ప్రమాదానికి కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదని తెలిపారు. అధికారులు ఇంకా బాధితుల వివరాలు వెల్లడించలేదు. విమానం చమురు కార్మికులను తీసుకెళ్తున్నదని స్థానిక మీడియా నివేదించింది. 2011లో సూడాన్ నుండి స్వాతంత్ర్యం పొందిన దక్షిణ సూడాన్ లో చమురు ఉత్పత్తిదారు ప్రధాన ఆదాయం. ప్రభుత్వానికి నిరంతర నగదు ప్రవాహ సమస్యల మధ్య తూర్పు ఆఫ్రికా దేశం చమురు ఉత్పత్తి, ఎగుమతులను పెంచడానికి ప్రయత్నిస్తోంది.

# సిరియా తాత్కాలిక అధ్యక్షుడిగా అహ్మద్ అల్-షరా



**డమాస్కస్:** దాదాపు 14 సంవత్సరాల అంతర్యుద్ధం తర్వాత సిరియాను పునర్నిర్మించేందుకు, ఐక్యతను ప్రదర్శించడానికి అధ్యక్షుడు బషర్ అసద్‌ను పడగొట్టిన సిరియన్ వర్గాలు బుధవారం మాజీ తిరుగుబాటు నాయకుడు అహ్మద్ అల్-షరాను దేశ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. మాజీ తిరుగుబాటుదారులు అస్సద్ హయాంలో ఆమోదించబడిన సిరియా రాజ్యాంగాన్ని కూడా తోసిపుచ్చి, త్వరలో కొత్త చార్టర్‌ను రూపొందిస్తామని చెప్పారు. సిరియా రాజధాని డమాస్కస్‌లో జరిగిన మాజీ తిరుగుబాటు వర్గాల సమావేశం తర్వాత సిరియా అధ్యక్షుడిని నియమించారు. అల్-షరా నియామకంపై మొదటగా స్పందించినది ఖతార్, "అన్ని సిరియన్ పార్టీల మధ్య ఏకాభిప్రాయం, ఐక్యతను పెంపొందించడం" లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు తెలిపింది. ఇది "సమగ్ర రాజకీయ ప్రక్రియ ద్వారా శాంతియుత అధికార బదిలీ"కి మార్గం సుగమం చేయడంలో సహాయపడుతుందని ప్రకటన పేర్కొంది.

# సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదం



**జెడ్డా :** సౌదీ అరేబియాలోని పశ్చిమ ప్రాంత నగరమైన జిజాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించారు. ఈ మేరకు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చింది. స్థానిక అధికారులతో, బాధితుల కుటుంబ సభ్యులతో నిరంతరంగా మాట్లాడుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేసింది. అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు హెల్ప్ లైన్ నెంబరును కూడా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు ప్రమాదంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జెడ్డాలోని కాన్సల్ జనరల్‌తో మాట్లాడానని, అన్ని విషయాలు తెలుసుకున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది, మృతులు ఎక్కడి వారనే వివరాలు తెలియరాలేదు.

# పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదు



న్యూఢిల్లీ : రాష్ట్ర కోటా కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) వైద్య కోర్సుల్లో సీట్లకు నివాస ఆధారిత రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగంలోని అధికరణం 14కు విరుద్ధం అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాలకు గతంలో కేటాయించిన 50శాతం కోటాల కింద పిజి వైద్య కోర్సుల్లో ప్రవేశం ప్రతిభ ఆధారంగా అంటే నీట్ స్కోర్లపై మాత్రమే జరగవలసి ఉంది కనుక కోర్టు తీర్పు కీలకమైనది. భారత పౌరు లు, నివాసులుగా 'మనకు ఎక్కడైనా నివాసం ఎంచుకునే హక్కు ఉన్నది. భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పిస్తోంది' అని న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, సుధాం శు ధులియా, ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'మనం అంతా భారత భూ భాగంలో స్థానికులమే. ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర స్థానికత అనేది ఏదీ లేదు, ఒకే ఒక స్థానికత ఉన్నది. మనం అంతా భారత్ వాసులం. భారత్‌లో ఎక్కడైనా నివా సం ఎంచుకునే, దేశంలో ఎక్కడైనా వర్తకం, వృత్తి చేసే హక్కు మనకు ఉన్నది' అని కోర్టు వెల్లడించింది. 'భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు ఇస్తోంది' అని బెంచ్ తెలిపింది. 'ఒక నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారి కోసం' రిజర్వేషన్ల ఆలోచన చేసి ఉండవచ్చునని, అయితే, అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనే అని కూడా కోర్టు గుర్తించింది. 'స్పెషలైజేషన్ చేసిన డాక్టర్ల ప్రాముఖ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే నివాసం ఆధారంగా ఉన్నత స్థాయిలో రిజర్వేషన అధికరణం 14కు విరుద్ధం' అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఇప్పటికే మంజూరైన నివాసిత ఆధారిత రిజర్వేషన్లను ఈ తీర్పు ప్రభావితం చేయబోదని, అటువంటి ఎంపిక నిబంధనల ఆధారంగా తమ డిగ్రీలను పూర్తి చేసిన విద్యార్థులపై కూడా ప్రభావం ఉండదని కోర్టు తెలియజేసింది. ఈ కేసే 2019 నాటిది. పిజి వైద్య కోర్సులకు స్థానికత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగవిరుద్ధమన్న పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పుపై అప్పీళ్లను సుప్రీం కోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. అయితే, ఈ పరిస్థితి ప్రాముఖ్యాన్ని కోర్టు గుర్తించి ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి ఈ కేసును నివేదించింది.

# రాష్ట్ర శకటానికి తృతీయ స్థానం



76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో బొమ్మలు %-% ఏటికొప్పాక బొమ్మలు %-% పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర రక్షణ మంత్రి శాఖ బుధవారం వివరాలను వెల్లడించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరిలో మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 %-% స్వర్ణిమ్ భారత్: విరాసత్ అవుర్ వికాస్) నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్: త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన %-% ఖర్చీ పూజ), ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు %-% పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) నిలిచాయి. సర్వీసెస్ కేటగిరిలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ %-% జమ్ము, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సిఎపిఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ %-% ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి. కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల కేటగిరిలో అత్యుత్తమ శకటంగా గిరిజన వ్యవహారాల శాఖ (జన్‌జాతీయ గౌరవ్ వర్ష్) నిలిచింది. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి) భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు, 'జయతి జయ మమ భారతం' నాట్య బృందానికి ప్రత్యేక బహుమతులు లభించాయి. ఆంధ్రప్రదేశ్ శకటానికి మూడో స్థానం లభించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# రూ.34,300 కోట్లతో 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'



న్యూఢిల్లీ: రూ.34,300 కోట్లతో 'జాతీయ కీలక ఖనిజాల మిషన్'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశమైంది. రూ.16,300 కోట్ల వ్యయంతో జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సిఎంఎం)ను ప్రారంభించడానికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగం.. మరే ఇతర సంస్థల ద్వారా రూ.18 వేలకోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. కీలక ఖనిజాల రంగంలో సవాళ్ల పరిష్కారం కోసం రెండేళ్లుగా వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఇథనాల్ సరఫరా సంవత్సరం (ఇఎస్‌వై) 2024-25కు గానూ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసి)కు ఇథనాల్ కొనుగోలు ధరను సవరించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇథనాల్ సరఫరా 2024 నవంబరు 1న ప్రారంభమై 2025 అక్టోబరు 31తో ముగియనుంది. 2024-25 ఏడాదికి (2024 నవంబరు 1 నుంచి 2025 అక్టోబరు 31 మధ్య కాలానికి) ఒక్కో లీటరు రూ.56.58 నుంచి రూ.57.97గా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీలో ఊపందుకున్న ప్రచారం



**న్యూఢిల్లీ : ఢిల్లీ** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్‌లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ బుధవారం తన మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. పూర్వాంచలీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, 300 యూనిట్ల వరకూ ఉచిత కరెంటు, రూ.500 ధరకు ఎల్‌పిజి గ్యాస్ సిలెండర్ వంటి హామీలు ఇచ్చింది. రూ 25 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య భీమా, ఉచిత రేషన్ కిట్లు కూడా పార్టీ హామీల్లో ఉన్నాయి. 22 ఫోకస్ ఏరియాలుగా విభజించిన ఈ మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ కూడా పాల్గొన్నారు. విద్యాధికులైన నిరుద్యోగులకు నెలకు రూ 8,500 ఒక ఏడాది పాటు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. రూ.5 కే భోజనం పెట్టే ఇందిరా క్యాంటీన్లను ఢిల్లీ వ్యాప్తంగా వంద ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా జైరాం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో కాలుష్య సమస్యను పరిష్కరించడంలో రాష్ట్రంలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు.

# కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసు



**చంఢగీడ్ :** ఢిల్లీకి పంపిణీ చేసే నీళ్లలో విషం కలుపుతున్నారనే వ్యాఖ్యలపై ఆప్ నాయకులు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం బుధవారం కేసు నమోదు చేసింది. ఈ విషయాన్ని హర్యానా రెవిన్యూ, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి విపుల్ గోయెల్ తెలిపారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలను హర్యానా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సోనిపట్ కోర్టులో కేసు ఫైల్ చేసినట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అసంబద్ధమైనవి, తప్పుదోవ పట్టించేవని అని విపుల్ గోయోల్ ఆరోపించారు. ఇటువంటి నిరాధారమైన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ కఠినంగా వ్యవహరించాలని కోరారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు అటు ఢిల్లీ, ఇటు హర్యానా ప్రజల్లోనూ భయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని చెప్పారు.

# నివాసం ఆధారంగా వైద్య సీట్లు సరికాదు



న్యూఢిల్లీ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత సీట్ల కేటాయింపును సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ని ఉల్లంఘించడమేనని తీర్పునిచ్చింది. భారతదేశ పౌరులుగా, నివాసితులుగా ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు మనకి ఉందని, అదేవిధంగా దేశంలోని విద్యాసంస్థల్లో ఎక్కడైనా అడ్మిషన్‌ను ఎంచుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ హృషికేశ్‌రారు, జస్టిస్ సుదాన్షు ధౌలియా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "మనమంతా భారత దేశ నివాసులం. ఏ ప్రాంతం, ఏరాష్ట్రం అన్న ప్రశ్న తలెత్తకూడదు. భారతదేశంలో ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. దేశంలో ఎక్కడైనా వ్యాపారం, వృత్తిని నిర్వహించే హక్కు మనకు ఉంది" అని కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలను ఎంచుకునే హక్కుని కూడా రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మాత్రమే నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారికి రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని కోర్టు అంగీకరించింది. ప్రత్యేక విభాగంలో శిక్షణ పొందిన వైద్యుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే నివాస ప్రాతిపదికన ఉన్నత స్థాయిలలో రిజర్వేషన్లు ఆర్టికల్ 14ని ఉల్లంఘించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. తాజా తీర్పు ఇప్పటికే మంజూరు చేసిన నివాస ఆధారిత రిజర్వేషన్లపై ప్రభావం చూపదని, అటువంటి కేటాయింపుల ఆధారంగా పిజి పూర్తి చేసిన విద్యార్థులు కూడా ప్రభావితం కారని కోర్టు పేర్కొంది. పిజి మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హర్యానా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది.

## ఖనిజాల రంగంలో స్వయం సాధన కోసం

# నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.16,300 కోట్ల ఖర్చుతో.. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశం అనంతరం సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు ఈ విషయం తెలిపారు. కీలకమైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడడం తగ్గించి, ఆ రంగంలో స్వయం ప్రతిపత్తి కోసం కృషి చేయడమే మిషన్ లక్ష్యం అని స్పష్టం చేశారు. దేశం వివిధ ప్రాంతాలలోనూ, సముద్రగర్భంలోనూ కీలక మైన ఖనిజాల అన్వేషణకు ఈ మిషన్ దోహదపడుతుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ఖనిజ అన్వేషణ, మైనింగ్, ప్రాసెసింగ్ తో పాటు వాటి వినియోగం ద్వారా ఉత్పత్తులు జరిగే వరకూ అన్ని దశలలోనూ కీలక పాత్ర వహిస్తుంది. కీలకమైన ఖనిజాల మైనింగ్ ప్రాజెక్టులకు ఆమోద ప్రక్రియ వేగంగా జరిగేటందుకు ఫాస్ట్ ట్రాక్ విధానం అనుసరిస్తారు. అంతే కాదు మిషన్ క్లిష్టమైన ఖనిజ అన్వేషణకు ఆర్థిక ప్రోత్సాహకాలను కల్పిస్తుంది. ఖనిజాల వెలికితీతలో అదనపు భారం పడే సందర్భాల్లో తగిన సహాయ సహకారాలు అందిస్తుంది. దేశంలో కీలకమైన ఖనిజాల నిల్వలను అభివృద్ధి చేయడానికి కృషి చేయడం తో పాటు భారత ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థలు అవసరమైన కీలక ఖనిజాలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితుల్లో అలాంటి ఖనిజాల నిల్వలుగల దేశాలతో లావాదేవీల విషయంలోనూ కీలక సహాయ సహకారాలు అందిస్తుంది.

# కొంపల్లి మున్సిపాలిటీలో పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు.. నడుచుకుంటూ వెళ్లి బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు మరియు డ్రైనేజీ ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా చూడాలని %ణజు% ని ఆదేశించారు,బాబ్రా విల్లాస్, రాయల్ పార్క్, ఆదిత్య, అపర్ణ పామ్ గ్రోవ్ , సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్ 3, అవేని విల్లాస్ లో దాదాపు 1000 కుటుంబాలకు డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి దృష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి.. పని చేపిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు,అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడి.. అతి త్వరగా రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.అలాగే డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేపిస్తానన్నారు.పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం.. పరివేక్షించిన పలు కాలనీలా సమస్యలను మున్సిపల్ కమిషనర్కు తెలిపి.. త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ లో స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ఆకుల సత్తిష్ ధర్నా



కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జనవరి 30 : కుత్బుల్లాపూర్ లో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలపై నోరు అధికారులు నోరు మేధపడం లేదు అంటూ ఆకుల సత్తిస్ ధర్నాకు చేపట్టారు ఇదిలా ఉండగా కొన్ని సంవత్సరాల నుండి స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న ప్రజలుకు నీరాసగానే మిగిలింది కుత్బుల్లాపూర్ నుండి సూచిత్ర వెళ్లే ప్రధాన రహదారిలోపైప్ లైన్ రోడ్ లో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది ఈ మార్గం లో ప్రస్తుతం విస్తరణ 13 ఫీట్ల వెడల్పు చిన్న బ్రిడ్జ్ ఇక్కడ వాహనాలు ఆగమనానికి తీవ్ర అడ్డంకిగా మారింది కనీసం ఫోర్ లైన్ రోడ్ బ్రిడ్జ్ నిర్మాణం చేయాలి అంటూ ఆకుల సత్తిస్ వారి టీం నాయకులు , స్థానికులు ధర్నాకు దిగారు ఈ సమస్య ఇప్పటిది కాదు 30 ఏళ్ళగా కొనసాగుతున్న సమస్య సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో పైప్ లైన్ రోడ్ కుత్బుల్లాపూర్, సుచిత్ర, ఆల్వాల్, మేడ్చల్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలని అనుసంధానిచె ముఖ్యమైన రహదారి జనాల పెరుగుదల, పరిశ్రమల అభివృద్ధి రోజు వేలాది వాహనాలు ఈ రోడ్డు లో ప్రయాణిస్తుటాయి అయితే 13 ఫీట్లు వీడిల్ప్ ఉన్న ప్రస్తుతం బ్రిడ్జ్ పై నుండి అటునుంచి ఒక వాహనం వస్తే ఇటునుండి ఇంకో వాహనం వెళ్ళాలి అంటే చాలా ఇబ్బంది గా మారింది రెండు వైపుల ట్రాఫిక్ జాం కావడం ప్రజలకు ఆటంకం ఏర్పడుతుంది దీనికి అంత కారణం ప్రభుత్వ వైఖరే గత తొమ్మిది సంవత్సరాలనుండి ( బి ఆర్ స్ ) ప్రభుత్వం కుత్బుల్లాపూర్ లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ ఇప్పటికి స్టీల్ బ్రిడ్జ్ మాత్రం ఇంకా పని పూర్తి కాకపోవడం అనేది విశేషం ఈ బ్రిడ్జ్ కోసం రూపాయలు 56 కోట్ల వ్యయ అంచనాలు ఉన్నాయాని ప్రకటించినప్పటికి ఇప్పటికి వరకు కనీసం ఈ అంచనాలు పూర్తి చేసి టెండర్లు పిలవకపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తుంది తక్షణమే చెర్యలు తీసుకోవాలి అని అవకాశం ఉంటె స్టీల్ బ్రిడ్జ్ కాకపోతే కనీసం సిమెంట్ బ్రిడ్జ్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలి ప్రభుత్వం సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకొని పనులు వెంటనే ప్రారంభించాలి కుత్బుల్లాపూర్, సుచిత్ర, జీడిమెట్ల వైపు ప్రయాణించే ప్రజలకు శాశ్వత పరిస్కారం లభిస్తుంది అని ఆకుల సత్తిస్ కోరారు, ఈ కార్యక్రమం లో ఆకుల సత్తిస్ టీం, బీజేపీ నాయకులు పులి బలరాం, నల్లా జై శంకర్ గౌడ్, శ్యాంకిరణ్, మనీష, సరోజ, అరుణ్, రాము, తిలక్ బస్తి వాసులు పాలుకొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలు

## - తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థుల ప్రథమ కర్తవ్యం

## - విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు



**కూకట్ పల్లి(మన వెలుగు) జనవరి 30:** నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలని హీరో సుమన్అన్నారు. గురువారం భాగ్యనగర్ కాలనీలోని నారాయణ పాఠశాల ఈకేపీ బ్రాంచ్ కి హీరో సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం మన ప్రథమ కర్తవ్యం అని అలాగే మీ ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఉపాధ్యాయుల మాటలను వింటూ బోధనలను శ్రద్ధాసక్తులతో నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు దేశం పట్ల ఉండవలసిన బాధ్యతలను గుర్తు చేస్తూ ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా మాదక ద్రవ్యాలకు వీలైనంత దూరంగా ఉండి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పిల్లల మనోధైర్యం మానసిక వికాసత్వం శారీరక సామర్థ్యాలను పెంచుకోవడానికి పిల్లలకు కరాటే మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిని చదువుతోపాటు నేర్పించాలని తల్లిదండ్రులకు విన్నవించారు. ఈ సందర్భంగా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా పాఠశాలలోని ఉత్తమ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వేణుగోపాల్, ప్రిన్సిపాల్ లక్ష్మి సుజాత, ఆర్ఐ కృష్ణ నాథ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర జెండా ఊపి స్టేషన్ ఘన్పూర్ నుండి కాజీపేట వరకు




కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 30: బీస హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ బిసి అజాద్ సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర పటేల్ అధ్యక్షతన కొనసాగుతుంది మార్గమధ్యంలో ఘనపూర్ చిన్న పెండ్యాల వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరి సోదరులను ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధం సభకు హాజరు కావాలని పిలుపునిస్తూ 315కిలోమిటర్లు సాగిన సైకిల్ యాత్ర కార్యక్రమం లో చామర్తి కూమార్ అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల రామ్ నర్సయ్య పటెల్ బి ఆర్ పి ఎఫ్ అధ్యక్షుడు కొట్లా వాసుదేవ్ ఇంచార్జి తీన్మార్ మల్లన్న టీం మాదాం నరేష్ యాదవ్ కలకొట బాబుపిట్టల వెంకటేష్ ముదిరాజ్ విష్ణు వర్ధన్ రవి జహంగీర్ ముదిరాజ్ తోడెటి సుధాకర్ ముదిరాజ్ చెరిపెల్లి సునీల్ మాదిగ తీన్మార్ మల్లన్న టీం బరుపట్ల రవిబ్రందం కొయెడ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 5 సంత్సరాలు కేంద్ర మంత్రి గా ఉండి రాష్టనికి ఏమైనా ఉపయోగం ఉందా

**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 30** :బాధ్యత రహితంగా మాట్లాడుతున్నకేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి దావోస్ పర్యటన ను, కంపెనీలను నెగటివ్ ప్రచారం చేస్తూన్నారు, హామీలు అమలు చేస్తలేరని బిఆర్ఎస్ నాయకులు చేస్తూన్న ధర్నాల పై గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. మాట్లాడుతూ కిషన్ రెడ్డి మీరు 5 సంత్సరాలు కేంద్ర మంత్రి గా ఉండి.. రాష్టనికి ఏమైనా ఉపయోగం ఉందా.మీరు అధ్యక్షులు గా ఉన్నప్పుడు పార్టీ ఎదిగిందా బండి సంజయ్ పుణ్యమా అని పార్టీ పైకి వచ్చింది. మూసి ప్రాంతంలో ఉంటూ వాళ్ళు ఓట్లేస్తే గెలిచి మూసి వాసన నుండి ప్రజలును బయట వేయలేకపోయారు అని, దేశం ఇంత ఆర్థిక ప్రగతి సాధించింది అంటే రాజీవ్ గాంధీ ఆలోచనతోనే 60 సంత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం విధానం వలనే మోదీ ఇప్పుడు ప్రశాంతంగా పాలన సాగిస్తునారు అన్నారు. దేశంలో లెఫ్టిస్ట్, హిందుత్వం అన్నీ ఉండాలి. గద్దర్ గురించి బండి సంజయ్ అవక్కులు చేవాక్కులు మాట్లాడుతున్నారని, అంబేద్కర్, గద్దర్, గాంధీ అందరిని అవమానించేలా మాట్లాడుతున్నరు. అంబేద్కర్ పాలన కొనసాగుతుంది అంబేద్కర్ నియమాలు పాటిస్తుంది బీజేపీ అని అంటున్నారు. కేంద్ర బీజేపీ పాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి మతతత్వ పార్టీ అని కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. నరేంద్ర మోడీ అమిత్ షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ను అవమానించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్యాలస్ లో కూర్చుని కమాండ్ కంట్రోల్ లో మీటింగ్స్ పెడుతున్నారని హరీష్ రావు మాట్లాడుతున్నారు. మీ హయాంలో ప్రగతి భవన్ లో ఒకరికి లోపలికి అవకాశం లేదు, ఇప్పుడు ఎవ్వరైనా ఎప్పుడైనా వెళ్లొచ్చు. సీఎం అప్పుడు అదే ఇల్లు ఇప్పుడు అదే ఇల్లు మీలా గడీల పాలన మాది కాదు అని అన్నారు. మీలాగా వందల ఎకరాల భూములు అమ్మలేదు హరీష్ రావు సిగ్గుండాలి మాట్లాడానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తు పాలన సాగిస్తునాం. మీరు చేసిన ధర్నాలు చూసి ప్రజలు ఉమ్ముతున్నారు. మొగుణ్ణి కొట్టినమ్మ మొటకాలికి ఎక్కినట్లు ఉంది బిఆర్ఎస్ ధర్నాలు అని అన్నారు. చెప్పిన మాట కంటే ఎక్కువ చేస్తున్నం మీలాగా గడిలో కూర్చోని నిర్ణయాలు తీసుకోవట్లేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. బిజెపి - బీఆర్ఎస్ ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి బీఆర్ఎస్-బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు.



# శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ



**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 30:** భారతదేశానికే జాతిపితగా మారారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా బాలా నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముడి ఫోటోకు రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఏ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు

# వసంత పంచమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**బాసర(మన వెలుగు ) :** శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో నిర్వహించి వసంత పంచమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్- స్త్రీ శిశు సంక్షేమ శాఖ- జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. గురువారం దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వసంత పంచమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ తో పాటు బాసర దేవాలయ సిబ్బంది అందరూ కలిసి పని చేయాలని సూచించారు. దర్శనం అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలలో ఐక్యంగా పనిచేసే అన్ని సీట్లు గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఎమ్మెల్సీ దండే విటల్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ కరీంనగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేష్, నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజుమన్ అలీ, ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణక్క, ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ వైస్ చైర్మన్ రాజన్న, నాయకులు మల్కన్న, మాజీ సర్పంచ్ రమేష్, లక్ష్మణ్ రావు, మాజీ ఎంపిటీసీలు, మాజీ డైరెక్టర్లు, తాలూకా కాంగ్రెస్ నాయకులు, బాసర మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అందరు సమిష్టిగా కృషి చేసి అభివృద్ధికి పాటుపడాలి



**బాసర (మనవెలుగు)** వసంత పంచమి ఏర్పాట్ల తనీఖీ లో భాగంగా వచ్చిన మంత్రి సీతక్క కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో చేయనటువంటి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరం లో చేసి చూపించిందని. గత ప్రభుత్వ హయాంలో అసలు రేషన్ కార్డుల ఊసే లేదని, మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముందు ఆ పనిని పూర్తి చేసి పేదల ప్రభుత్వంగా నిలుస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులో ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచి ఇచ్చామని, త్వరలో రైతు బంధు కూడా పూర్తి చేస్తున్నామని తెలియజేసారు. పీవీ నర్సింహ రావు ఇక్కడ అక్షర అభ్యాసం చేసుకొని దేశానికి ప్రధాని అయ్యి ఎన్నో సేవలందించారని అంత మహిమ ఉన్న బాసర క్షేత్రాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అమ్మవారి సేవలో తరిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని హితోపదేశం చేశారు. గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని. ఎన్నికల మట్టుకే పార్టీలు ఆ తరువాత అందరూ కలసి మెలసి ఉండి ఇలాంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## సమాజ్ భూషణ్ అవార్డు గ్రహీత గడ్డం సుభాష్ కు సన్మానం



**ముధోల్ (మన వెలుగు )జనవరి 30:** మండల కేంద్రమైన ముధోల్ గ్రామ వాసి సమాజ్ భూషణ్ అవార్డు గ్రహీత గడ్డం సుభాష్ ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు మాట్లాడుతూ సమాజ సేవలో తనదైన గుర్తింపు పొంది మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ రావు చవాన్ చేతుల మీదుగా శసకియ సమాజ్ భూషణ్ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సుభాష్ కు అభినందనలు తెలిపారు. సుభాష్ తెలంగాణ తో పాటు మహారాష్ట్ర లో చేసిన సమాజ సేవకు అరుదైన గౌరవం దక్కించుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడుచాత రాజు దుర్గాప్రసాద్, సభ్యులు రాహుల్, సునీల్, రమేష్, శరత్, విజయ్, గంగారెడ్డి, నాగేష్ తదితరులు ఉన్నారు.

## ముధోల్ పంచాయతీ కార్యదర్శి గా అన్వర్ అలీ




**ముధోల్ (మన వెలుగు) జనవరి 30:** ముధోల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా అన్వర్ అలీ గురువారం పదవి బాధ్యత లు స్వీకరించారు గ్రామపంచాయతీ కార్యదర్శిగా నిధులు నిర్వహించి బదిలీపై ముధోల్ కు వచ్చారు ముధోల్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన ప్రసాద్ గౌడ్ బాసర మండల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా బదిలీపై వెళ్లారు బాధ్యతలు స్వీకరించిన అన్వర్ ను గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు

## ప్రశంసాపత్ర గ్రహీతకు సన్మానం



**ముధోల్ (మన వెలుగు) జనవరి 30:** కుభీర్ మండల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజన్న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని జిల్లా ఎస్పీ- కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా గురువారం బైంసా పట్టణంలోని రాహుల్ నగర్ లో పలువురు ఘనంగా సన్మానించారు. పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుభీర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సట్ల రవి, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు మోహన్, మున్నూరు కాపు సంఘం నాయకులు చోండి రాజేశ్వర్, దిగంబర్, రవి, భూమేష్, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## పిల్లలను అన్ని విధాల ఆదుకుంటాం



**ముధోల్ (మన వెలుగు) జనవరి 30:** ముధోల్ మండలం అష్ట గ్రామంలో తల్లిని చంపిన ఘటనను జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి స్థానిక నాయకులు రావుల శ్రీనివాస్, స్థానికులు తీసుకెళ్లారు. వసంత్ పంచమి ఉత్సవాల ఏర్పాట్లతోపాటు అమ్మవారిని ఇంచార్జ్ మంత్రి దర్శించుకున్నారు. కొడుకు తల్లిని చంపిన అనంతరం అనాథలైన పిల్లల పరిస్థితి మంత్రి సీతక్క ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్ చారి, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కుసైతం వినతి పత్రం అందించారు. చిన్నారుల పరిస్థితి ఇంచార్జ్ మంత్రికి విన్నవించడంతో ప్రభుత్వ పరంగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సత్రంలో కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ శాలువతో ఇన్చార్జి మంత్రిని సన్మానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకాపురం అనిల్, పిప్పర విజయ్, అష్ట దిగంబర, మీనాజ్, తదితరులు ఉన్నారు.

## అపార్ నమోదు వేగవంతం చేయండి

**మంచిర్యాల,(మనవెలుగు) జనవరి 30 :** విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని ఒకే కార్డులో పొందుపరిచేందుకు చేపట్టిన అపార్ నమోదును వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా డిఇఓ యాదయ్య గురువారం సూచించారు. తాండూరు మండల కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. అపార్ నమోదు ప్రక్రియను గురించి మండల విద్యాధికారి మల్లేశం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాదారం ఎంపీపీ ఎస్ 2 పాఠశాలను తనిఖీ చేశారు.

## బాలీవుడ్‌లో అడుగుపెట్టిన మోనాలిసా...తొలి సినిమాకు సంతకం



**మన వెలుగు జనవరి 30 :** భోజ్‌పురి సినిమా రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న మోనాలిసా ఇప్పుడు బాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. దర్శకుడు సనోజ్ మిశ్రా తెరకెక్కిస్తున్న 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో ఆమె ప్రధాన పాత్రలో నటించనుంది. ఈ విషయాన్ని ఇటీవలే సనోజ్ మిశ్రా అధికారికంగా ప్రకటించారు. తాజాగా మోనాలిసా ఇంటికి స్వయంగా వెళ్లి, ఆమె నుంచి ఒప్పంద పత్రంపై సంతకం తీసుకున్నారు. ఈ సినిమా మణిపూర్‌లో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందనుందని సమాచారం. భోజ్‌పురి సినిమాలు, హిందీ టీవీ సీరియళ్లలో తన నటనతో మంచి గుర్తింపు పొందిన మోనాలిసా, బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఉత్సాహంగా ఉంది. అభిమానులు ఆమెను వెండితెరపై కొత్త అవతారంలో చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యే

**చెన్నూరు, (మన వెలుగు) జనవరి 30** : గాంధీ వర్ధంతి సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా వలస వాదుల చెర నుండి భారతావనికి విముక్తి కలిగించిన జాతి పిత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మహిళ నాయకురాలు నాగుల శారద, రాజేశ్వరి, పుష్ప, సునీత పాల్గొనడం జరిగినది.

# బాలికకు ఘన సన్మానం



**బాసర(మనవెలుగు):** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచ్చినందుకు గాను బాసర మండలం కిర్గల్ ముత్యాల మనోరంజని బాసర మండలం కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన ముత్యాల మనోరంజని తండ్రి సాయిబాబా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో మంచి ప్రతిభ కనబరిచినందుకు మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మాయిని పలువురు ప్రశంశించారు.

## ముధోల్ ను ఎడ్యుకేషన్ హాబ్ గా మారుస్తా



**ముధోల్ (మన వెలుగు ):** బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కీ. శే. కాశీనాథ్ జ్ఞాపకార్థం డివిజనల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని కి మానసిక దృఢత్వానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ విధంగా దాతలు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు రావడం అబినందనీయం అని అన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు నిర్మల్ ఆడబిడ్డ



**తానూర్ (మన వెలుగు ) :** తానూర్ మండలంలోని బోసి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్యాముల్వర్ అభిజ్ఞ, ఫైనల్ పోటీలకు ఎంపికైనట్లు గైడ్ టీచర్ సుధాకర్ తెలిపారు ఫిబ్రవరి 1,2 తేదీలలో బెంగుళూరులో నిర్వహించే ఫైనల్లో విద్యార్థులు పాల్గొంటున్నారు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డిఈఓ రామారావు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు

## ముధోల్ ఉత్తమ ప్రిన్సిపాల్ కి సన్మానం




**ముధోల్ (మనవెలుగు) జనవరి30:** ముధోల్%డ% బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఉత్తమ ప్రిన్సిపాల్ గా గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతులు మీదుగా ప్రశాంసా తత్రాన్ని అందుకున్నారు ఆయనను గురువారం ముధోల్ డిగ్రీ కళాశాల అభ్యర్థత బృందం ఘనంగా సన్మానించారు

# అనాదలైన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 30:-** అనాదలైన ఇద్దరు పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. ముధోల్ మండలంలోని ఆష్టా గ్రామంలో ఈరబాయి అనే వృద్ధురాలు హత్యకు గురి కావడంతో తల్లిలేని తన కొడుకు పిల్లలు అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ గురువారం ఆష్టా గ్రామానికి వచ్చి గ్రామస్థులతో వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు పిల్లలకు విద్యాబుద్ధులు అందేలా చూడాలని మండల విద్యాధికారికి ఆదేశించారు. ఎల్లవేళలా అండగా ఉంటానని హామీనిచ్చారు. పదిహేనువేల రూపాయలను వారికి అందజేశారు. ఇద్దరు పిల్లలు భవిష్యత్ లో ఇతరులకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నర్సాగౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ లు నల్ల సుకన్య రమేష్, అశోక్, మాజీ ఎంపీటీసీ రావుల పోశెట్టి, బిజెపి నాయకులు సతీష్ రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు....గద్దర్ అభిమానుల ఆగ్రహం



**నిజామాబాద్ (మన వెలుగు) జనవరి 30 :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం కేంద్రంలో దళిత సంఘాలు ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయి. యుద్ధనౌక గద్దర్ గురించి అసభ్యంగా మాట్లాడినందుకు ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, దళిత సంఘం నాయకులు మోర్తాడ్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం అధ్యక్షుడు మల్లూరి రాజారాం మాట్లాడుతూ, "గద్దర్‌ను అవమానించే హక్కు బండి సంజయ్‌కు లేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ పార్టీ సభ్యత్వం తొలగించాలి" అని అన్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం కేంద్రంలో దళిత సంఘాలు ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయి. యుద్ధనౌక గద్దర్ గురించి అసభ్యంగా మాట్లాడినందుకు ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, దళిత సంఘం నాయకులు మోర్తాడ్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం అధ్యక్షుడు మల్లూరి రాజారాం మాట్లాడుతూ, "గద్దర్‌ను అవమానించే హక్కు బండి సంజయ్‌కు లేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ పార్టీ సభ్యత్వం తొలగించాలి" అని అన్నారు. బహుజనులు ఇప్పటికైనా నిద్రలేచి, తమ హక్కులను కాపాడుకోవాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం పాటలు రాసిన గద్దర్‌ను అవమానించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మల్లూరి రాజారాం, జాంబవ్ చామర్, మామిడి గంగాధర్, ఉమేష్ మహారాజ్, అంగులీ మాలజీ, పులి శేఖర్, బండి సాగర్, బోడ గణేష్, మామిడి రాజేందర్, కుందన రాజు తదితరులు పాల్గొన్నారు. బహుజనులు ఇప్పటికైనా నిద్రలేచి, తమ హక్కులను కాపాడుకోవాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం పాటలు రాసిన గద్దర్‌ను అవమానించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మల్లూరి రాజారాం, జాంబవ్ చామర్, మామిడి గంగాధర్, ఉమేష్ మహారాజ్, అంగులీ మాలజీ, పులి శేఖర్, బండి సాగర్, బోడ గణేష్, మామిడి రాజేందర్, కుందన రాజు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల కలెక్టరేట్‌లో గాంధీ వర్ధంతి



**జగిత్యాల,(మన వెలుగు) జనవరి 30 :** జగిత్యాల కలెక్టరేట్‌లో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని అన్ని శాఖల సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, గౌతమ్ రెడ్డి, జిల్లా కలెక్టరేట్ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు